మంజూరుపత్రం అందజేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, డీసీసీబీ చైర్మన్ కొండూరు

3 వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మంథని, మే 26: సహకార సంఘాలు, మహిళా సంఘాల ద్వారా రాష్ట్రంలో 3వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పీఎం కుసుమ్ కార్యక్రమం కింద చేపట్టనున్న సోలార్ ప్రాజెక్టు మంజూరు పత్రాలను మంథని లోని పీఏసీఎస్ కార్యాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కరీంనగర్ డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు, కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్‌కు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం కుసుమ్ పథకాన్ని రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అనుకూలంగా ఉండేలా రాష్ట్రంలోనే మొదటి సారిగా జిల్లాలో నాలుగు చోట్ల సోలార్ ప్రాజెక్టు మంజూరు చేసినట్లు తెలిపారు. దీనికి ప్రత్యేకంగా కృషి చేసిన జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేక అభినందించారు. సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం కరీంనగర్ సహకార బ్యాంకు నుంచి రూ. 3కోట్ల రుణాన్ని మంజూరు చేసినందుకు సంబంధిత అధికా రులకు సైతం ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పీఎం కుసుమ్ కింద ప్రతీ మండలంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లాలో పీఏసీఎస్‌లతో కూడా సోలార్ ప్రాజెక్టు పెట్టించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ముందుగా గుంజపడుగు, అప్పన్నపేట, ధర్మారం, కాల్వశ్రీరాంపూర్ పీఏసీఎస్‌లను ఎంపిక చేసి అవసరమైన భూమి గుర్తించి మంజూరు చేస్తున్నామన్నారు.

ప్రోటో టైపింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్‌లో భాగంగా పట్టణంలోని బస్సు డిపో సమీపంలో ఏర్పాటు చేసిన గ్రామీణ ప్రోటో టైపింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను మంత్రి శ్రీధర్‌బాబు, కలెక్టర్ కోయ శ్రీ హర్ష కలిసి ప్రారంభించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో సిరిసిల్ల గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, ఆర్డీవో సురేశ్, టీ వర్క్స్ సంచాలకులు జోగేందర్, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

పుష్కరాల సేవలో భ్రమరాంభిక సేవకులకు ప్రశంస

కోల్‌సిటీ, మే 26: కాళేశ్వరం క్షేత్రంలో 12 రోజుల పాటు సరస్వతీ పుష్కరాలలో శ్రీ భ్రమరాంబిక సేవకులు స్వచ్ఛందంగా సేవలందించి ప్రశంసలు అందుకున్నారు. భ్రమరాంభిక సంస్థ అధ్యక్షురాలు మహాలక్ష్మీ ఆధ్వర్యంలో గోదావరిఖనికి చెందిన సంస్థ సభ్యులు 12 రోజుల పాటు కాళేశ్వరంలోనే ఉంటూ పుష్కర భక్తులకు సేవ లందించారు. సంస్థ తరపున స్వీయ ఖర్చులతో భక్తులకు ఉచితంగా మజ్జిగ, చల్లటి మంచినీళ్లు అందించారు. కాగా, పుష్కరాల ముగింపు సందర్భంగా సోమవారం జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో సంస్థ సభ్యులను దేవస్థానం పాలక వర్గం, అధికారులు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. 12 రోజుల పాటు భక్తులకు అందించిన సేవలను ప్రశంసించారు. కాగా, మహి మాన్వితమైన కాళేశ్వరంలో జరిగిన సరస్వతీ పుష్కరాలలో సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నట్లు అధ్యక్షురాలు మహాలక్ష్మీ తెలిపారు. కార్యక్రమంలో గోదావరిఖనికి చెందిన భ్రమరాంభిక సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

రేపు జీలకుంటలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

ఓదెల, మే 26: ఈ నెల 28న జీలకుంటలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్త'లు కార్యక్రమం ఉంటుందని ఏవో భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో కూనారం వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి శాస్త్రవేత్తలు వస్తున్నట్లు తెలిపారు. రైతులకు పంటల సాగులో పలు సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 8గంటలకు పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని రైతులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

దండం పెడుతాం.. మా పొట్ట కొట్టకండి

- లింగాపూర్ గ్రామస్తులు విన్నపం
- గ్రామ పంచాయతీయా? డివిజనా?

లింగాపూర్‌ను పంచాయతీగానే కొనసాగాలని కోరేందుకు కలెక్టరేట్‌కు వచ్చిన గ్రామస్తులు

పెద్దపల్లి, మే 26(నమస్తే తెలంగాణ): ఇప్పటికే సింగరేణి మా గ్రామానికి చెందిన 980 ఎకరాల వ్యవసాయ భూమిని లాక్కుంది. ఇక మా బతుకులకు ఉపాధి హామీ పథకమే ఆధారం... అయితే గ్రామాన్ని రామగుండం కార్పొరేషన్‌లో వీలినం చేస్తే బతుకు బండి సాగటం కష్టం... దండం పెడుతాం సారు... మా పొట్ట కొట్టకండి' అంటూ అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామస్తులు సోమవారం కలెక్టరేట్ వద్ద అందోళన చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతి పత్రం అందజేశారు.

లింగాపూర్ జీపీనా? డివిజనా?

లింగాపూర్ గ్రామ పంచాయతీయా? రామగుండం కార్పొరేషన్‌లో డివిజనా? అర్థం కాని పరిస్థితి ఉంది. 2018లో లింగాపూర్ పంచాయతీని రామగుండం కార్పొరేషన్‌లో విలీనం చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీంతో గ్రామస్తులు హైకోర్టును ఆశ్రయించారు. ఎట్టకేలకు విలీనాన్ని రద్దు చేస్తూ జీపీగా కొనసాగించాలని మరో జీవోను విడుదల చేసింది. ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శిని సైతం నియమించారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లింగాపూర్‌ను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేస్తూ జీవో జారీ చేయడంతో గ్రామస్తులు అందోళన చెందుతున్నారు. ఏ చిన్న పని కైనా 16 కిలో మీటర్ల దూరంలోని రామగుండం మున్సిపల్ కార్యాయాలనికి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. అంతేకాకుండా మాకు పని కల్పించే ఉపాధి హామీ పథకం పోతుందని... మా పొట్టకొట్టొద్దని, పంచాయతీగానే కొనసాగించాలని కోరుతున్నారు.

రోడ్డన పడుతాం

మాకు జీవనాధారం ఉపాధి హామీ పథకం.. మా ఊరును మున్సిపాలిటీలో కలిపితే ఉపాధి హామీ పని పోతుంది. ఇక రోడ్డు మీద పడుడే... మా గ్రామాన్ని మున్సిపల్‌లో కలుపోద్దని అధికారులను, ఎమ్మెల్యేను కలిసినాం. హైకోర్టు దాకా పోయినం. విలీన జీవోను రద్దు చేసే దాకా పోరాటాలు చేసినం. ఎట్టకేలకు రద్దు జీవో రద్దు అయింది. ఇంతలోనే ఎమైందో కానీ మళ్లీ మున్సిపల్ కలుపుతూ జీవో వచ్చిందంటా... మున్సిపల్‌లో కలిపితే ఇక రోడ్డున పడుడే...

-వేముల విజయ, లింగాపూర్ ,అంతర్గాం మండలం.

గ్రామ పంచాయతీగానే ఉంచండి..

మా గ్రామం ఇప్పటికే సర్వ కోల్పోయింది. పూర్తిగా గ్రామీణ ప్రాంతం. ఇక్కడ ప్రజలు రెక్కాడితేనే గానీ డొక్కాడదు. మున్సిపల్ కార్పొరేషన్‌లో మా గ్రామాన్ని కలిపి మాకు అన్యాయం చేయొద్దు. జీపీగా ఉంచితేనే గ్రామానికి కనీసం ఉపాధి హామీ పథకంతో పాటుగా ఇంటి పన్నులు, ఇతర పన్నులు అన్నీ తక్కువగానే ఉంటాయి. కాదని రామగుండం కార్పొరేషన్‌లో ఒక డివిజన్‌లో కలిపితే మాత్రం మా గ్రామానికి పూర్తిగా అన్యాయం చేసన వారు అవుతారు.

-నిమ్మరాజుల రవి, లింగాపూర్ ,అంతర్గాం మండలం

రాత్రి వేళ లో ఇసుక మేటలు తరలింపు

పొలాల్లో ఇసుక మేటలను కుప్ప చేసిన దళారులు

ముత్తారం, మే 26: మండలంలోని ఓడేడ్ శివారు ప్రాంతంలో గతంలో మానేరు ఉప్పొగడంతో రైతుల పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయి ఆ ఇసుక మేటలు తొలగించడానికి గతంలో అనుమతి తీసుకొని ఇసుక మేటలు కొంత తీసిన మరికొంత అలాగే మిగిలి ఉంది. ఇప్పుడా ఇసుక మేటలపై దళారుల దృష్టి పడింది. దీంతో దళారులు రైతులకు ఎంతో కొంత ఇచ్చి పంట పొలాల్లో ఉన్న ఇసుక మేటను తరలింపును సోమవారం ప్రారంభించారు. అయితే అనుమతి మాత్రం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఉంటుందని స్థానిక అధికారులు చెబుతున్నారు. కానీ ఇక్కడ మాత్రం రాత్రి కూడా లారీల్లో తరలిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులే తమకేం పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇసుక మేటల మాటున ఇసుక దందా..

ఈ ఇసుక మేటలు మానేరు పరీవాహక ప్రాంతంలో ఉండడం దళారులకు కాసుల వర్షం కురిపిస్తుంది. రెవెన్యూ అధికారులు నిర్ణయించిన హద్దుల వరకు మాత్రమే తరలించాల్సి ఉండగా నిబంధనలు విస్మరిస్తున్నారు. ఈ వ్యవహారం టీజీఎండీసీ అధికారుల కనుసన్నల్లో జరుగుతుందని ఆరోపిస్తు న్నారు. ఓ పక్క ఇసుకమేటలు ఉండగా, మరో పక్క మానేరు ఇసుక ఉండడంతో దళారులకు కలిసి వస్తున్నది. రాత్రి ఇసుక మేటలు తరలించే క్రమంలో మానేరు లోని ఇసుక కూడా తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇష్టానుసారంగా లారీల్లో ఇసుకను తరలిస్తుండడంతో గ్రామాల్లో రోడ్లు దెబ్బ తిన డంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని.. దుమ్ముధూళితో ఇబ్బందులు ఎదురవుతన్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ విషయమూ మైనింగ్ ఏడీకి పలుమార్లు ఫోన్ చేయగా స్పందించలేదు. అధికారులు స్పందించి అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రాత్రి వేళలో వెళ్తున్న లారీలు

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఆధార్ అప్‌డేట్ తప్పసరి : కలెక్టర్

పెద్దపల్లి, మే26: ప్రతి ఒక్కరూ తమ ఆధార్‌కార్డ్‌లోని వివరాలు, బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు కలెక్టరేట్‌లో .సోమవారం జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 5-15 ఏళ్లలోపు వారు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలన్నారు. ఆధార్ కార్డు వివరాలు అప్ డేట్ చేసుకునేందుకు వచ్చే నెల 3వ సోమవారం కలెక్టరేట్‌లో మెగా క్యాంప్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రాల్లో ఆధార్ కార్డు వివరాలు అప్‌డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోస్టల్ కార్యాలయం నుంచి తప్పుడు చిరునామాతో ఎన్ని ఆధార్ కార్డులు వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలన్నారు. సమావేశంలో యూఐడీఏఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్ర, డీడబ్ల్యూవో వేణు గోపాల రావు, డీఈవో డీ మాధవి, డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి, ఈడీఎం కవిత , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

మంథని, మే 26: ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. మంథని ప్రభుత్వ దవాఖానను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఓపీల సంఖ్య పెంచాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. దవాఖానలో అందుబాటులో ఉన్న మందులు మాత్రమే రాయాలని, అవసరమైన మందుల స్టాక్‌ను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట మంథని దవాఖాన సూపరింటెండెంట్ రాజశేఖర్, అధికారులున్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి

ఎలిగేడు,మే 26 : ఎలిగేడు లో జూన్ రెండు నాటికి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఎలిగేడు తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ కోయ సోమవారం సందర్శించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి అమలులో భాగంగా ఎలిగేడు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకుని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని వివరించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి నూతన ఆర్ఓఆర్ చట్టం, భూ భారతి ప్రకారం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 2 నాటికి పైలెట్ మండలంలో ఉన్న భూ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని, మన పరిధిలో ఉన్న సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిచాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ఎలిగేడు తహసీల్దార్ యాకన్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లి, మే 26: ప్రజావాణిలో అందించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. సంబంధిత అధికారులకు అర్జీలను సిఫారసు చేశారు. పెన్షన్లు మంజూరు చేయాలని, భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తమ సమస్యలపై అర్జీలు అందజేశారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.25 కోట్లతో సర్వీస్ రోడ్డు అభివృద్ధి పనులు

గోదావరిఖని, మే 26: రూ.25 కోట్లతో రామగుండం హైవే సర్వీస్ రోడ్డు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. సోమవారం సర్వీస్ రోడ్ విస్తరణ పనులను ఎమ్మెల్యే ఆర్‌అండ్‌బీ, సింగరేణి, మున్సిపల్ అధికారులు, ఇంజినీర్లతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. రామగుండం హైవే స్థానిక ప్రజలతో పాటు పారిశ్రామిక అవసరాలకు కీలక మార్గమని, రవాణా వ్యవస్థను సులభతరం చేసేందుకు దాదాపు రూ. 25కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు.

సింగరేణిలో ఉద్యోగం వరం

నియామక పత్రాలు అందజేస్తున్న జీఎం నాగేశ్వరరావు

రామగిరి,మే 26: ప్రస్తుత పరిస్థితుల్లో సింగరేణిలో ఉద్యోగం రావడం వరంగా భావించాలని ఏపీఏ జీఎం కే.నాగేశ్వరరావు అన్నారు.ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో పని చేస్తూ అనారోగ్య కారణాలతో మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించి ఐదుగురు వారసులకు కారుణ్య నియామక ఉత్తర్వులను జీఎం కార్యాలయంలో అందజేసి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినా సింగరేణిలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారనీ, ఐతే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. చెడు అల వాట్లను పూర్తిగా వీడాలని సూచించారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు రాంచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధి కారుల సంఘం ప్రతినిధి నాగేశ్వరరావు, పర్సనల్ అధికారి సుదర్శనం, డీజీఎం సివిల్ రాజేంద్రకుమార్, డీవైపీఎం సునీల్ ప్రసాద్ పాల్గొన్నారు.

మారుపేర్ల సమస్యను పరిష్కరించాలి

గోదావరిఖని, మే 26: సింగరేణిలో మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసు సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి కోరారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఏళ్లతరబడి మారుపేర్ల సమస్యతో సంస్థలో ఉద్యోగం లేక ఇబ్బందిపడుతున్న కార్మికుల పిల్లలకు యాజమాన్యం ఉద్యోగం కల్పించాలని సింగరేణి సీఎండీ, డైరెక్టర్లను కోరారు. నెల రోజుల్లో మారుపేర్ల సమస్యను పరిష్కరించకుంటే సింగరేణి పరిరక్షణ కమిటీతో గంట సత్యనారాయణ నాయకత్వంలో 72గంటల దీక్ష చేపడుతామన్నారు.

కన్నాలలో ఉద్యమకారుల సమావేశం

పాలకుర్తి, మే26: కన్నాలలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం సోమవారం జరిగింది. ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి ఈనెల 28న జరిగే సన్మాన కార్యక్రమం విజయవంతం చేయాలని చర్చించారు. ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఏ అతీక్, మండల అధ్యక్షుడు ఖాదర్‌పాష, నాయకులు పుప్పాల కృష్ణ, తగురం సతీశ్, మాటూరి శశి, తిరుణహరి శ్రీనివాస్, ముత్యాలతిరుపతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

LOST

★తేది: 24-05-2025, శనివారం రోజున మా ఇంటి నుండి రామగుండం రైల్వే స్టేషన్‌కి ఆటోలో వెళ్తుండగా నా యొక్క ఒరిజినల్ SSC Memo (Roll No: 0934132067) & Inter Memo (H.T. No: 1218311025) పోయినవి. దొరికిన వారు సంప్ర: దుర్గం స్రవంతి D/o. రాజం. సెల్: 9949739103.
NTK-330421

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పెద్దకల్వల సమీపంలో కారు బోల్తా

- నలుగురికి స్వల్ప గాయాలు..కరీంనగర్‌కు తరలింపు

పెద్దపల్లి రూరల్, మే 26: కాళేశ్వరం సరస్వతీపుష్కర స్నానాలకు వెళ్లి వస్తున్న కారు ప్రయాణికులను ఆ వెనుకాలే వస్తున్న మరో వాహనం అదుపు తప్పి ముందు వెళ్తున్న కారును ఢీ కొట్టింది.ఆ కారు బోల్తా పడడంతో పాటు వరుసగా వస్తున్న మూడు కార్లు ఒకదానిని మరొకటి ఢీకొని స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో కరీంనగర్ వైపు వెళ్తున్న కారులో ప్రయాణిస్తున్న కరీంనగర్‌కు చెందిన గుజ్జుల మురళితో పాటు ఆయన వెంట ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని అంబులెన్స్ ద్వారా కరీంనగర్ దవాఖానకు చికిత్స కోసం తరలించారు. ఆ సమయంలో అక్కడ ఎవరు లేక పోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ సుబ్బ రారెడ్డి

సుల్తానాబాద్, మే 26 : ప్రమాదాల నివారణకు వాహనాదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక ఆటో డ్రైవర్లకు సీఐ సోమవారం అవగాహన కల్పించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లతో పాటు, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

నిరుపేద కుటుంబాలకు చేయూత

కమాన్‌పూర్, మే 26 : కమాన్‌పూర్ పంచాయతీ పరిధి పిల్లి పల్లె గ్రామానికి చెందిన నిరుపేద ముక్కెర లక్ష్మీ-వెంకటేశ్ కూతురు వైష్ణవి వైద్య ఖర్చుల కోసం రూ. 5564 నగదుతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 25కిలోల బియ్యం సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకట స్వామి సోమవారం అందజేశారు. పిడుగు రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు. ఇస్లాం నగర్‌కు చెందిన ఎండీ ఫహీమ్ కూతురు ఫర్వీన్ వివాహం నిశ్చయం కాగా, రూ. 5564 సాయం అందజేశారు. ఇక్కడ సభ్యులు కన్నూరి నగేశ్, చిప్పకుర్తి అరవింద్, గెల్లు లింగయ్య, చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, కుక్క ప్రసాద్, గుంజపడుగు నవీన్, కామ సంతోష్, ఎండీ. రఫీక్, లల్లూ భాయ్, దేవునూరి చంద్రమౌళి, ఆడెపు రాజేశ్, భాజా పాషా, రాచకొండ శ్యామ్, కురిమిళ్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

బడి బాట షురూ

ఎలిగేడు,మే 26 : బడిబాట కార్యక్రమం ప్రారంభించినట్లు ఎలిగేడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ దేవేందర్‌రావు తెలిపారు. మండలం లోని పలు విద్యార్థుల ఇండ్లను హెచ్ఎమ్ తన సిబ్బందితో కలిసి సోమవారం సందర్శించారు. తల్లిదండ్రులతో మాట్లాడారు. కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల పనితీరును తల్లిదండ్రులకు వివరించారు. ఐదేళ్లు నిండిన చిన్నారులను విధిగా ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. అక్కడ విద్యార్థులుకు కల్పించే భోజన వసతి, ఉచిత పుస్తకాలు,యూనీఫామ్‌ల గురించి పూర్తి సమాచారాన్ని వివరిస్తూ గ్రామం మొత్తంలో ఉన్న ఇండ్లను సందర్శించి మొదటి రోజు అవగాహన కల్పించారు. సత్యనారాయణ, గంగారెడ్డి, శ్రీనివాస్, ప్రేమలత, ఉమారాణి పాల్గొన్నారు.

ఆ టెండర్ మాకే వదిలేయండి

- బల్దియాలో ఓ కాంట్రాక్టర్ హుకూం
- రూ.11.68లక్షల రోడ్డు టెండర్‌లో



శ్రీయుత గౌరవ మున్సిపల్ కాంట్రాక్టర్లకు
తెలియజేయునది నేను మీ నడిపెల్లి
కృపాకర్ రావు కాంట్రాక్టర్ను మా
యొక్క 7వ డివిజన్లో మా ఏరియాలో
యూజీడి పని టెండర్ పిలిచినా రు
మా యొక్క వాడలో మేము దగ్గరుండి
రోడ్డు ఫార్మేషన్ చేయించుకోవాలి
ఆ రోడ్డు ఫార్మేషన్ అయిన తర్వాత
దానిలో యూజీడి వేయాలి కావున
మేము దగ్గరుండి స్వచ్ఛందంగారోడ్డు
చేయించుకుంటున్నాము
దానికి అనుగుణంగా యూజీడి
చేయించుకుంటాము కాబట్టి
దయచేసి మన కాంట్రాక్టర్లను రిక్వెస్ట్
చేస్తున్నాను కావున నాకు ఈ యొక్క

కాంట్రాక్టర్ పంపిన మెసేజ్

అయోమయం

కోల్‌సిటీ, మే 26: రామగుండం నగర పాలక సంస్థ సివిల్ కాంట్రాక్టర్ల మధ్య విభే దాలతో 'రోడ్డె'క్కుతున్నారు. బడా కాంట్రాక్టర్ల ఆధిపత్యం మూలంగా చోటామోటా కాంట్రాక్టర్లకు పనులు దక్కని పరిస్థితి నెలకొంది. నగర పాలక సంస్థ పరిధిలోని ఆయా డివిజన్లలో ఇటీవల రోడ్డు, ఇతరత్రా పనులకు టెండర్లు ఆహ్వానించారు. ఈ టెండర్లను దక్కించుకునేందుకు కాంట్రాక్టర్లు పోటీ పడుతున్నారు. ఈనెల 22న నగర పాలక సంస్థ ఏడో డివిజన్ పరిధిలో యూజీడీ పనులకు టెండర్లు పిలిచారు. ఈనెల 28 వరకు టెండర్ల దాఖలకు గడువు ఉంది. ఏడో డివిజన్ పరిధిలోని రామగిరి మాలతి ఇంటి నుంచి రాజేశ్వర రావు వెంచర్ వరకు, అలాగే వేగోళపు ధనుంజయ ఇంటి నుంచి హనుమాండ్ల భాగ్యలక్ష్మీ ఇంటి వరకు 15వ ఆర్థిక సంఘం ద్వారా సుమారు రూ.11.68 లక్షలతో రోడ్డు నిర్మాణానికి టెండర్ పిలిచారు. సదరు డివిజన్‌కు చెందిన ఓ కాంట్రాక్టర్ మా డివిజన్ పనులు కాబట్టి మేమే దగ్గరుండి చేయించుకుంటామని, ఈ పనుల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని, ఎవరు కూడా టెండర్ వేయవద్దంటూ సదరు కాంట్రాక్టర్ మిగతా కాంట్రాక్టర్లకు సోమవారం సందేశాలు పంపించడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఇప్పటివరకు ఎలాంటి పనులకైనా కాంట్రాక్టర్లు ఎవరికి వారుగా టెండర్లు దాఖలు చేసే ఆనవాయితీ ఉంది. కానీ గతంలో లేని విధంగా కొత్త ఒరవడికి బడా కాంట్రాక్టర్లు తెర తీయడం వల్ల తమ పరిస్థితి ఏమి టని మిగతా చోటా కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారు. టెండర్‌లో పాల్గొనవద్దంటూ సదరు కాంట్రాక్టర్ మిగతా వారికి సందేశాలు పంపించడం

మేఘనను అభినందించిన సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, మే 26: ఇటీవల జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయిలో నిర్